

ఎంపీ రంజిత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరుతున్న నాయకులు



లెనిన్‌నగర్ బస్తీల్లో ప్రచారం చేస్తున్న సీతారంజిత్‌రెడ్డి, తీగల

చేవెళ్లలో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

- చేవెళ్ల కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్‌రెడ్డి
- కాంగ్రెస్‌లో చేరిన మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు

చేవెళ్ల, మే 5 : చేవెళ్లలో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులు పని చేయాలని చేవెళ్ల కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్‌రెడ్డి తెలిపారు. ఆదివారం చేవెళ్ల మండల పరిధిలోని ఆలూర్ గ్రామ మాజీ సర్పంచ్ లక్ష్మి, మాజీ ఎంపీటీసీలు బుచ్చయ్య, వెంకటయ్య బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరారు. అలాగే మల్కాపూర్ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేశారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి రంజిత్‌రెడ్డి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ తరహాలోనే దేశంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌ని భారీ మెజార్టీతో గెలిపించి ఆదరించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వంతోనే గ్రామాల్లో అభివృద్ధి పనులు సాగుతాయన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రం అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుందన్నారు. ఎంపీగా గెలిపిస్తే చేవెళ్ల అభివృద్ధి పరంగా రూపురేఖలు మారుస్తామన్నారు. కార్యక్రమంలో పొల్యూషన్ బోర్డు సభ్యుడు సత్యనారాయణరెడ్డి, ఎంపీటీసీ నరేందర్, నాయకులు నర్సింహ, బీమయ్య, రాజు, ప్రశాంత్, వెంకటేశ్, హైమాద్, నరేందర్‌గౌడ్ పాల్గొన్నారు.

మీర్‌పేట్ బస్తీల్లో రంజిత్‌రెడ్డి సతీమణి సీతారెడ్డి ప్రచారం

సరూర్‌నగర్, మే 5(ఆంధ్రజ్యోతి): మీర్‌పేట్ కార్పొరేషన్‌లోని 13,30,35వ డివిజన్ల పరిధిలోని ప్రశాంత్‌నగర్ ఫేజ్-1, మురళీకృష్ణానగర్, భాగ్యకళానగర్ తదితర బస్తీల్లో ఆదివారం మాజీ ఎంపీటీసీ దేరంగుల యాదయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో మహేశ్వరం మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డితో కలిసి చేవెళ్ల కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం రంజిత్‌రెడ్డి సతీమణి సీతారంజిత్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా బస్తీల్లో విస్తృతంగా పర్యటించి ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలిసి చేయి గుర్తుకు ఓటేసి తన భర్తను గెలిపించాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రేవంత్ పాలనకు ప్రజలు 'ఫిదా' : మేయర్ పారిజాతారెడ్డి

రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి పాలనకు ప్రజలు ఫిదా అయ్యారని, ఆయన నాయకత్వాన్ని బలపరుస్తూ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, బడంగ్‌పేట్ మేయర్ చిగిరింత పారిజాతానర్సింహారెడ్డి అన్నారు. ఆదివారం ఆమె కార్పొరేషన్ పరిధిలోని పలు డివిజన్లలో పర్యటించి కాంగ్రెస్ చేవెళ్ల అభ్యర్థి గడ్డం రంజిత్‌రెడ్డికి మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అమృతానాయుడు, నాయకులు పెద్దబావి బాలకృష్ణారెడ్డి, వల్లపు సుభాన్‌యాదవ్, ఇస్తారి, ఆంజనేయులు, రంగమ్మ, జయ పాల్గొన్నారు.



రంజిత్‌రెడ్డికి ఓటేయాలని ప్రచారం చేస్తున్న పారిజాతారెడ్డి

మీర్‌పేట్‌లో కాంగ్రెస్‌కే మెజారిటీ: గోపాల్‌రెడ్డి

ఎంపీ ఎన్నికల్లో చేవెళ్ల కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్‌రెడ్డికి మీర్‌పేట్ కార్పొరేషన్‌లో మంచి మెజారిటీ రానున్నదని ఆ పార్టీ మీర్‌పేట్ శాఖ అధ్యక్షుడు సామిడి గోపాల్‌రెడ్డి అన్నారు. ఆదివారం మీర్‌పేట్ 10వ డివిజన్‌లోని పలు కాలనీల్లో కార్పొరేటర్ ముద్దా పవన్‌కుమార్‌తో కలిసి ఆయన ఇంటింటికీ తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా హస్తం గుర్తుకు ఓటేసి కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో చరణ్‌రెడ్డి, నగేశ్, అశోక్, సుదీప్, వంశీ, రవీందర్, సందీప్, రాజేశ్, శ్రావణి పాల్గొన్నారు.

వందరోజుల పాలనలో హామీల అమలు: దేప

ఎల్బీనగర్ : రేవంత్‌రెడ్డి వంద రోజుల పాలనలో ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేశారని టీపీసీసీ ప్రతినిధి దేప భాస్కర్‌రెడ్డి చెప్పారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా చేవెళ్ల ఎంపీగా రంజిత్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ ఆర్కేపురం డివిజన్ పరిధిలోని ఎన్టీఆర్‌నగర్‌లో ఇంటింటికీ ప్రచారం చేశారు. హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్‌ని గెలిపించాలని ఆయన కోరారు. చిలుక ఉపేందర్‌రెడ్డి, రమేష్‌నేత, జ్ఞానేశ్వర్‌యాదవ్, రాజునాయక్, అక్బర్, కల్యాణ్, డకియార్‌నాయక్, షఫీ పాల్గొన్నారు.



ఎన్టీఆర్‌నగర్‌లో ప్రచారం చేస్తున్న టీపీసీసీ ప్రతినిధి దేప భాస్కర్‌రెడ్డి

అభివృద్ధిలో మల్కాజిగిరిని అగ్రభాగాన నిలుపుతా

- అభివృద్ధి కోసం కష్టపడే నన్ను ఆదరించండి మీకు అండగా నిలుస్తా
- జైన్స్ బాలాజీ గేటెడ్ కమ్యునిటీ నివాసితులతో ఈటల

మల్కాజిగిరి, మే 5(ఆంధ్రజ్యోతి): నేనేమి మీకు కొత్త కాదు.. మీరు నాకు తెలియని వారు కాదు.. నా పనితనం నా శ్రమను మీరు చూశారు.. ఎవరైతే ఎంపీగా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తారో ఆలోచించండి.. ఓటు వేసే ముందు ఒక్కసారి ఆలోచించండి మీ ఓటును వృథా కానివ్వకండి అంటూ బీజేపీ మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ ఓటర్లను అభ్యర్థించారు. ఆదివారం ఆయన మల్కాజిగిరి సఫిల్‌గూడ పరిధిలోని జైన్స్ బాలాజీ గేటెడ్ కమ్యునిటీ నివాసితులతో ముఖాముఖి మాట్లాడారు. మంత్రిగా కరోనా సమయంలోనూ ఏ మంత్రి చేయనంత పని తాను చేశానని కరోనాకు బయపడి ఎవరూ బయటకు రాకున్నా ఆస్పత్రులకు వెళ్లి కరోనా పేషంట్లకు ధైర్యం నింపానని అన్నారు. మల్కాజిగిరిలో కాంగ్రెస్ అభ్యర్థిని కానీ, బీఆర్ఎస్ అభ్యర్థిని కానీ ఎప్పుడైనా చూశారా అని ఆయన అన్నారు. నాకు మద్దతునిచ్చి ఎంపీగా గెలిపించాలని అభివృద్ధిలో మల్కాజిగిరిని అగ్రభాగాన నిలుపుతానని హామీనిచ్చారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ రాంచందర్‌రావు, కార్పొరేటర్ రాజ్యలక్ష్మి, ఉరపల్లి శ్రవణ్, డిఎన్ వెంకటేశ్, రాందాస్ ధన్‌రాజ్, బక్కనాగరాజు జైన్స్ బాలాజీ నివాసి తులు శివ, చలపతిరావు, జాకబ్, గణేష్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బీజేపీ ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్

కార్పొరేటర్ ఇంటింటి ప్రచారం

చంపాపేట: కమలంపువ్వు గుర్తుకు ఓటేసి మల్కాజిగిరి బీజేపీ ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, కార్పొరేటర్ వంగా మధుసూదన్‌రెడ్డి ఓటర్లను కోరారు. చంపాపేట డివిజన్‌లోని నేతాజీనగర్‌కాలనీ, బైరామల్‌గూడ ఓల్డ్‌విలేజ్, సీతారాంనగర్ కాలనీలలో ఆదివారం కార్పొరేటర్ ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ దేశంలో మోడీ పాలనను ప్రజలు తిరిగి స్వాగతిస్తున్నారని, మోడీతోనే దేశం అన్ని విధాలా ముందుకు సాగుతుందన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు సుంకరి రమేష్‌గౌడ్, యోగిరాజ్, పాశం శ్రీశైలం, బిహారీప్రసాద్, సాయి, విష్ణు, నర్సింహ, అంజి, శ్రవణ్‌కుమార్, బాలకృష్ణ పాల్గొన్నారు.

ఈటలను గెలిపించండి

కుత్బుల్లాపూర్ జోన్‌బృందం : ఎన్నికల సమయం దగ్గర పడుతున్నా కొద్దీ కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్‌కు మద్దతుగా బీజేపీ నాయకులు ప్రచారా న్ని ఉధృతం చేశారు. బాచుపల్లి నాయకులు కార్యకర్తలతో ఇంటింటా ప్రచారాన్ని నిర్వహిస్తూ బీజేపీకి ఓటు వేయాలని ప్రజలను కోరారు. బాచుపల్లి ప్రాంతంలో బీజేపీ నాయకులు 1వ డివిజన్ కార్పొరేటర్ విజయలక్ష్మి సుబ్బారావు ఆధ్వర్యంలో కేఆర్‌సీఆర్ కాలనీలో ఇంటింటా ప్రచారం చేస్తూ, బీజేపీ కరపత్రాలను పంపిణీ చేసి బీజేపీకి ఓటు వేయాలని ప్రజలను కోరుతున్నారు.



చంపాపేటలో ఇంటింటి ఎన్నికల ప్రచారంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, కార్పొరేటర్ మధుసూదన్‌రెడ్డి

జీడిమెట్లలో..

జీడిమెట్ల డివిజన్‌లోని ఎంఎన్‌రెడ్డినగర్ ఫేజ్-1, 2 వెంకన్నహిల్స్ ఫేజ్-1, 2లో ఈటల రాజేందర్‌కు మద్దతుగా బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి భరత్‌సింహారెడ్డి, డివిజన్ నాయకులతో కలిసి బీజేపీకి ఓటు వేయాలని కరపత్రాలను ఇంటింటికీ పంచుతూ ప్రచారం చేశారు.

కొంపల్లిలో ప్రచారం

కొంపల్లి మున్సిపల్ పరిధిలోని 13వ వార్డులోని ఉమామహేశ్వరి కాలనీలో మున్సిపల్ నాయకులు ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. బీజేపీకి ఓటు వేసి ఈటల రాజేందర్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో శివాజీరాజు, సతీష్‌సాగర్, రాజిరెడ్డి, సరితారావు, మాధవి పాల్గొన్నారు.

బీజేపీ సభకు భారీగా శ్రేణులు

కుత్బుల్లాపూర్ జోన్‌బృందం: సికింద్రాబాద్ పేరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన బీజేపీ భారీ బహిరంగసభకు నియోజకవర్గం నుంచి బీజేపీ శ్రేణులు భారీగా తరలివెళ్లాయి. నిజాంపేట్ కార్పొరేషన్, దుండిగల్, కొంపల్లి మున్సిపల్, కుత్బుల్లాపూర్, గాజులరామారం జంట సర్కిళ్ల పరిధిలోని పలు ప్రాంతాల నుంచి బస్సులు, డీసీఎంల్లో నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు తరలివెళ్లారు.

మృతదేహం స్వాధీనం

శంషాబాద్: ఇంద్రారెడ్డికాలనీలో వ్యక్తి మృతదేహాన్ని ఆదివారం స్వాధీనం చేసుకున్నామని ఎస్ఐ రామచంద్రయ్య తెలిపారు. మృతుడి జేబులో ఉన్న ఆధార్ కార్డులో రవికుమార్(48) హయత్‌నగర్ అని ఉంది. మృతదేహాన్ని ఉస్మానియా ఆస్పత్రి మార్చురీకి తరలించి, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించాలి

- ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

చంపాపేట, మే 5(ఆంధ్రజ్యోతి): కారు గుర్తుకు ఓట్లేసి మల్కాజిగిరి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. చంపాపేట డివిజన్‌లోని డిఫెన్స్‌కాలనీ, సాయిరాంనగర్‌కాలనీలలో ఆదివారం ఉదయం మార్నింగ్ వాకర్స్‌తో కలిసి ఎమ్మెల్యే వ్యాయామం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలకు అందుబాటులో ఉంటూ పని చేసే నాయకున్ని ఎన్నుకోవాలని సూచించారు. నియోజకవర్గంలో అత్యధికంగా పార్కులను అభివృద్ధి చేసిన ఘనత తనకే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో ఆయా కాలనీల అధ్యక్షులు సుధాకర్‌రెడ్డి, జైపాల్‌రెడ్డి, హనుమాన్ ఆలయ ధర్మకర్త అంజిరెడ్డి, నాయకులు గజ్జెల మధుసూదన్‌రెడ్డి, రవిముదిరాజ్, ఉమామహేశ్వర్, చందూయాదవ్, బొంబాయి, రమాదేవి పాల్గొన్నారు.



కర్మన్‌ఘాట్‌లో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో కార్మికులకు గుర్తింపు కార్డులు అందజేస్తున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

అసంఘటిత రంగ కార్మికులకు అండగా ఉంటా

చంపాపేట : అసంఘటిత రంగం కార్మికులకు తాను ఎల్లవేళలా అండగా ఉంటానని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. చంపాపేట డివిజన్ కర్మన్‌ఘాట్‌లోని శుభం ప్యాలెస్‌లో ఆదివారం నియోజకవర్గం కార్మిక సంక్షేమ సంఘం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ బుగ్గారపు దయానంద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులతో పాటు ఇతర రంగాలలో పని చేస్తున్న కార్మికులు ప్రభుత్వ కార్మికశాఖ అందిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బీమా, ఆరోగ్య కార్డులు పొందాలని ఆయన సూచించారు. కారు గుర్తుకు ఓట్లేసి ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించాలని కోరారు. ఎన్నికల అనంతరం కార్మికులందరికి బీమా సౌకర్యం కల్పించే ఏర్పాట్లు చేయనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే పలువురికి ప్రభుత్వ కార్మిక గుర్తింపు కార్డులు అందజేశారు. కార్యక్రమంలో రచయిత్రి దాసోజు లలిత, బీఆర్ఎస్ హస్తినాపురం డివిజన్ అధ్యక్షుడు ఆందోజు సత్యంచారి, హనుమాన్ ఆలయ ధర్మకర్త నారగోని శ్రీనివాస్‌యాదవ్ నాయకులు సదానంద్‌రెడ్డి, ఉమామహేశ్వర్, బొంబాయి, శేషగిరిరావు, శ్రీనివాస్‌చారి, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

ఎంఐఎం అభివృద్ధికే ప్రాధాన్యత : ఎమ్మెల్యే బలాల

చాదర్‌ఘాట్, మే 5(ఆంధ్రజ్యోతి): మలక్‌పేట అసెంబ్లీ సెగ్మెంట్‌లో ఎంఐఎం అభివృద్ధికే ప్రాధాన్యతనిచ్చిందని, ఇందులో తాము కులం చూడలేదు, మతం చూడలేదని ఎమ్మెల్యే అహ్మద్ బలాల అన్నారు. ఆదివారం శ్రీపురంకాలనీలో ఎంఐఎం నాయకుడు కనుకుల రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో హైదరాబాద్ ఎంఐఎం ఎంపీ అభ్యర్థి అసదుద్దీన్ ఒవైసీకి మద్దతుగా జరిగిన అంతర్గత సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మలక్‌పేటలో అన్ని ప్రాంతాల అభివృద్ధికి ప్రాధాన్యతనిచ్చామన్నారు. వేణుగోపాల్‌రావు, రామారావు, హరి, కృష్ణారెడ్డి, భాస్కర్‌రెడ్డి, ప్రసాద్, హనుమారెడ్డి పాల్గొన్నారు.

ఎల్బీనగర్ అభివృద్ధి పట్ల సీఎం ప్రత్యేక చొరవ

- సీఎం రేవంత్‌రెడ్డి సోదరుడు కొండల్‌రెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ మహేందర్‌రెడ్డి, సీఎం సోదరుడు కొండల్‌రెడ్డి

ఎల్బీనగర్, మే 5(ఆంధ్రజ్యోతి): ఎల్బీనగర్ నియోజకవర్గం అభివృద్ధికి ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారని సీఎం రేవంత్‌రెడ్డి సోదరుడు కొండల్‌రెడ్డి చెప్పారు. ఆదివారం లింగోజిగూడ డివిజన్ పరిధిలోని గ్రీన్‌పార్క్‌కాలనీలో స్థానిక కార్పొరేటర్ దరిపల్లి రాజశేఖర్‌రెడ్డి అధ్యక్షతన శ్రీరామ్‌నగర్‌కాలనీ, శ్రీనివాసకాలనీ, తపోవన్‌కాలనీ, వడ్డెరబస్తీ, కాలనీల ప్రతినిధులతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సమ్మేళనంలో కొండల్‌రెడ్డి, ఎమ్మెల్సీ మహేందర్‌రెడ్డి, రాష్ట్ర రోడ్లు అభివృద్ధి సంస్థ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, టీపీసీసీ సేవాదళ్ అధ్యక్షుడు జితేందర్, వనస్థలిపురం కార్పొరేటర్ వెంకటేశ్వర్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ ముద్రబోయిన శ్రీనివాస్‌రావు, కర్మన్‌ఘాట్ ఆలయ చైర్మన్ రఘుమారెడ్డి, ముద్దగోని రామ్మోహన్‌గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొండల్‌రెడ్డి మాట్లాడుతూ మల్కాజిగిరి ఎంపీగా సునీతామహేందర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ కోఆప్షన్ సభ్యురాలు మల్లారపు శాలిని, డివిజన్ అధ్యక్షుడు శ్రీధర్‌గౌడ్, సుధీర్‌రెడ్డి, జైపాల్‌రెడ్డి, విష్ణు, వెంకట్‌రెడ్డి, దయానంద్ పాల్గొన్నారు.



బైక్ ర్యాలీలో గడ్డం శ్రీనివాస్‌యాదవ్, సామ సుందర్‌రెడ్డి

పాతబస్తీ ప్రజలను పట్టించుకోని ఎంఐఎం, బీజేపీ

- హైదరాబాద్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి గడ్డం శ్రీనివాస్‌యాదవ్

సైదాబాద్, మే 5 (ఆంధ్రజ్యోతి): పాతబస్తీ ప్రజలను పట్టించుకోని ఎంఐఎం, బీజేపీ నేతలు కేవలం ఓటు బ్యాంకు రాజకీయాలకు పాల్పడుతున్నారని హైదరాబాద్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి గడ్డం శ్రీనివాస్‌యాదవ్ ఆరోపించారు. ఐఎస్‌సదన్, కుర్మగూడ, సంతోష్‌నగర్ డివిజన్ల పరిధిలో యాఖత్‌పురా నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జ్ సామ సుందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈసారి ఎన్నికలలో పాతబస్తీ ప్రజలు ఎంఐఎం, బీజేపీలకు తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. సమావేశంలో మాజీ కార్పొరేటర్ సామ స్వప్నారెడ్డి, డివిజన్ అధ్యక్షుడు మెట్టు భాస్కర్‌రెడ్డి నాయకులు మహేందర్ యాదవ్, దర్శనం నర్సింగరావు, ప్రవీణ్, చింతల శ్రీనివాస్ పాల్గొన్నారు.

దేశంలో ఇండియా కూటమి విజయం తథ్యం

- భువనగిరి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి

హయత్‌నగర్ : రాష్ట్రంలో, కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉంటే అభివృద్ధి వేగంగా జరుగుతుందని భువనగిరి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఆదివారం తుర్కయంజాల్‌లోని ఆది వేంకటేశ్వరస్వామి ఆలయం వద్ద ఆదిత్యనగర్, సూర్యసాయినగర్, గంగిరెడ్డినగర్‌తో పాటు సుమారు 10 కాలనీల ప్రజలు, 10,11,12 వార్డుల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల కోసం ఏర్పడిన కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని కోరారు. దేశంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో కూటమి విజయం సాధిస్తుందన్నారు. ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య, తుర్కయంజాల్ మున్సిపల్ చైర్‌పర్సన్ మల్‌రెడ్డి అనురాధరాంరెడ్డి, కౌన్సిలర్లు మేతరి అనురాధ దర్శన్, పుల్లగుర్రం కీర్తన, విజయానందరెడ్డి, గుండ భాగ్యమ్మధన్‌రాజ్, మంగమ్మ, ఐలయ్య, సునీల్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న చామల కిరణ్‌కుమార్‌రెడ్డి

బీజేపీ, కాంగ్రెస్ ఒక్కటే.. వాటికి ఓటేస్తే వృథాయే

- కాసాని జ్ఞానేశ్వర్‌కు మద్దతుగా ప్రచారంలో రామిడి రాంరెడ్డి

సరూర్‌నగర్, మే 5(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో బీజేపీ, కాంగ్రెస్ దోస్తీ చేస్తున్నాయని, ఆ రెండు పార్టీలకు వేసే ఓట్లు వృథా కావడం పక్కా అని బీఆర్ఎస్ బడంగ్‌పేట్ కార్పొరేషన్ శాఖ అధ్యక్షుడు రామిడి రాంరెడ్డి అన్నారు. చేవెళ్ల బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌కు మద్దతుగా ఆదివారం అల్మాస్‌గూడ 26వ డివిజన్‌లోని పలు కాలనీల్లో ఆయన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాంరెడ్డి మాట్లాడుతూ పదేళ్ల కేసీఆర్ పాలన ఎంతో ప్రజారంజకంగా ఉండగా, ప్రస్తుత ప్రభుత్వ పాలన ప్రజాకంటకంగా తయారయిందని విమర్శించారు. ఈ దృష్ట్యా రానున్న ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థికి ఓటేసి గెలిపించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



అల్మాస్‌గూడలో కాసానికి మద్దతుగా ప్రచారం చేస్తున్న రాంరెడ్డి తదితరులు

సబితమ్మ క్షేమం కోరుతూ వేయిన్నొక్క టెంకాయలు..!

- జిల్లెలగూడ టెంపుల్‌లో కొట్టిన పార్టీ అధ్యక్షుడు కామేశ్‌రెడ్డి

సరూర్‌నగర్, మే 5(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పి.సబితారెడ్డి పుట్టినరోజు వేడుకలను ఆదివారం మీర్‌పేట్, బడంగ్‌పేట్ కార్పొరేషన్లలోని పలు ప్రాంతాల్లో బీఆర్ఎస్ నేతలు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా మీర్‌పేట్ కార్పొరేషన్‌లోని జిల్లెలగూడలో గల వేంకటేశ్వరస్వామి ఆలయం ప్రాంగణంలో బీఆర్ఎస్ అధ్యక్షుడు అర్కల కామేశ్‌రెడ్డి 1001 టెంకాయలు కొట్టారు. సబితారెడ్డి చిరకాలం ఆయురారోగ్యాలతో ఉండాలని, భవిష్యత్‌లో ఉన్నతమైన పదవులు అనుభవించాలని స్వామిని వేడుకుంటూ ఈ టెంకాయలు కొట్టినట్టు కామేశ్‌రెడ్డి చెప్పారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్‌రెడ్డితో పాటు పలువురు కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



జిల్లెలగూడలోని బాలాజీ టెంపుల్‌లో 1001 కొబ్బరికాయలు కొట్టిన బీఆర్ఎస్ అధ్యక్షుడు కామేశ్‌రెడ్డి తదితరులు

వెంకటాపూర్‌లో..

బడంగ్‌పేట్ కార్పొరేషన్‌లోని వెంకటాపూర్‌లో బీఆర్ఎస్ మహేశ్వరం నియోజకవర్గం సోషల్ మీడియా కన్వీనర్ సిల్వేరి సాంబశివ ఆధ్వర్యంలో ఆదివారం సబితారెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక చిన్నారుల మధ్య కేక్ కట్ చేసి వారికి పండ్లు పంపిణీ చేశారు. బీసీ సెల్ కార్యదర్శి ఆర్.కుమార్‌గౌడ్, సంయుక్త కార్యదర్శి ఠాకూర్ సంజయ్‌సింగ్, నాయకులు శ్రీకాంత్, షౌకత్, భాస్కర్, నర్సింహ, మహ్మద్‌వాజీద్, మక్దూమ్, రషీద్, సలీం, ఖాలీద్ పాల్గొన్నారు.

చేవెళ్లలో బీజేపీకి భారీ మెజారిటీ ఖాయం : కొండా

సరూర్‌నగర్, మే 5(ఆంధ్రజ్యోతి): పార్లమెంట్ ఎన్నికల్లో చేవెళ్ల ఎంపీ స్థానంలో బీజేపీకి భారీ మెజారిటీ ఖాయమని ఆ పార్టీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. తాను గెలవడం పక్కా అని, మెజారిటీ పెంచుకోవడంపైనే తాను, తమ పార్టీ శ్రేణులు దృష్టి పెట్టామని ఆయన వ్యాఖ్యానించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం బడంగ్‌పేట్ కార్పొరేషన్‌లోని గుర్రంగూడ, అల్మాస్‌గూడ, బడంగ్‌పేట్, బాలాపూర్‌లలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా కొండా మాట్లాడుతూ గతంలో తాను ఎంపీగా ఐదేళ్లు పని చేసినప్పుడు నియోజకవర్గం అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టానని అన్నారు. ప్రతి ఒక్కరూ మోదీ నాయకత్వాన్ని బలపరుస్తూ కమలం గుర్తుపై ఓటేసి గెలిపించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందెల శ్రీరాములుయాదవ్, కొలన్ శంకర్‌రెడ్డి, కడారి జంగయ్యయాదవ్, పార్టీ జిల్లా అధ్యక్షుడు బొక్క నర్సింహారెడ్డి, బడంగ్‌పేట్ శాఖ అధ్యక్షుడు సీహెచ్ వెంకట్‌రెడ్డి, నాయకులు బొడిగె శోభ, గుర్రం మల్లారెడ్డి, నడకుడ యాదగిరి, గడ్డం వెంకటేశ్, శూరకర్ణారెడ్డి, కౌన్సిల్ బీజేపీ ఫ్లోర్ లీడర్ తోట శ్రీధర్‌రెడ్డి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ దడిగ శంకర్, కార్పొరేటర్లు గడ్డం లక్ష్మారెడ్డి, మాధురీ వీరకర్ణారెడ్డి, అనితాప్రభు, రమాదేవిశ్రీనివాస్, అమితాశ్రీశైలంచారి, ఇంద్రసేన, సునీతాశ్రీకాంత్‌గౌడ్ పాల్గొన్నారు.




గుర్రంగూడలో ఎన్నికల ప్రచారంలో కొండా విశ్వేశ్వర్‌రెడ్డి

బీఆర్ఎస్ శ్రేణుల్లో ఉత్సాహం నింపిన కేటీఆర్ రోడ్‌షో

- భారీగా తరలివచ్చిన పార్టీ కార్యకర్తలు, మహిళలు

ఎల్బీనగర్, మే 5(ఆంధ్రజ్యోతి): మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలో ఆదివారం నిర్వహించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రోడ్‌షో పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నింపింది. ఎల్బీనగర్ నియోజకవర్గంలోని కర్మన్‌ఘాట్‌లో నిర్వహించిన రోడ్ షోకు పార్టీ శ్రేణులతో పాటు మహిళలు పెద్దఎత్తున తరలివచ్చారు. కేటీఆర్‌కు కార్యకర్తలు గజమాలతో స్వాగతం పలికారు. కాంగ్రెస్, బీజేపీలపై కేటీఆర్ తనదైన శైలిలో విరుచుకుపడ్డారు. రాహుల్‌గాంధీ చౌకీదార్ చోర్‌హై అని అంటే రేవంత్‌రెడ్డి ఏమో మోదీ పెద్దన్న అని అంటున్నాడని అదానీని రాహుల్‌గాంధీ విమర్శిస్తే రేవంత్‌రెడ్డి ఏమో అదాని మంచివాడని మెచ్చుకుంటున్నాడని కేటీఆర్ అన్నారు. అంతకుముందు ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ ఎల్బీనగర్ నియోజకవర్గంలో జరిగినన్ని అభివృద్ధి పనులు రాష్ట్రంలో ఎక్కడా జరగలేదన్నారు. బీఆర్ఎస్ మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ కేసీఆర్ తెలంగాణను దేశం గర్వించే విధంగా అభివృద్ధి చేశారన్నారు. హుజురాబాద్‌లో ఉండే ఈటల, తాండూర్‌లో ఉండే సునీతామహేందర్‌రెడ్డి మనకేమి చేస్తారని ఆయన ప్రశ్నించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్‌గుప్తా, మాజీ కార్పొరేటర్లు పద్మానాయక్, జిట్టా రాజశేఖర్‌రెడ్డి, భవానీ ప్రవీణ్‌కుమార్, జిన్నారం విఠల్‌రెడ్డి, కొప్పుల విఠల్‌రెడ్డి, సీనియర్ నాయకులు గజ్జెల మధుసూదన్‌రెడ్డి, కృష్ణమాచారి, జగన్నాథ్‌రెడ్డి, మాజీ ఫ్లోర్ లీడర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



రోడ్ షోలో మాట్లాడుతున్న కేటీఆర్, పక్కన ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి

బీజేపీలో పలువురి చేరిక

సరూర్‌నగర్, మే 5(ఆంధ్రజ్యోతి): మీర్‌పేట్ కార్పొరేషన్‌లోని జనప్రియ మహానగర్‌కు చెందిన పలువురు ఇతర పార్టీల నాయకులు, కార్యకర్తలు ఆదివారం కార్పొరేటర్ కొంతం విజయలక్ష్మీరాజు ఆధ్వర్యంలో పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అందెల శ్రీరాములుయాదవ్ సమక్షంలో బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా అందెల మాట్లాడుతూ చేవెళ్లలో బీజేపీ అభ్యర్థిని గెలిపిస్తే మీర్‌పేట్‌లో టాక్సుల భారం తగ్గించడానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో పార్టీ మహేశ్వరం నియోజకవర్గం కన్వీనర్ దేవేందర్, కార్పొరేటర్ వేముల నర్సింహ, నాయకులు బుచ్చిరాములు, నాగభూషణం, రాఘవేందర్‌ముదిరాజ్, శ్రీనునాయక్, రాజశేఖర్, రాజేశ్ పాల్గొన్నారు.

నేటి యువత రక్షణ రంగం వైపు అడుగులు వేయాలి

- కేంద్ర రక్షణ మంత్రి సలహాదారుడు సతీశ్‌రెడ్డి



కళాశాల సావనీర్‌ను విడుదల చేస్తున్న సతీష్‌రెడ్డి, తీగల తదితరులు

సరూర్‌నగర్ : నేటి యువత ఇంజనీరింగ్ విద్య చదివి కేవలం ఆ రంగంలోనే స్థిరపడిపోకుండా.. రక్షణ రంగం వైపు కూడా అడుగులు వేయాల్సిన అవసరం ఉన్నదని కేంద్ర రక్షణ శాఖ మంత్రి సలహాదారుడు, డీఆర్‌డీఏ డైరెక్టర్ డాక్టర్ జి.సతీశ్‌రెడ్డి అన్నారు. మీర్‌పేట్‌లోని టీకేఆర్ ఇంజనీరింగ్ కాలేజీలో మూడు రోజుల పాటు జరిగిన 22వ వార్షికోత్సవ సంబరాలు శనివారం రాత్రితో ముగిశాయి. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సతీశ్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ రక్షణ రంగంలోనూ నిర్మాణాత్మకమైన మార్పులు వస్తున్నాయని, తదనుగుణంగా ఉపాధి అవకాశాలు సైతం పెరుగుతున్నాయని అన్నారు. టీకేఆర్ విద్యా సంస్థల చైర్మన్ తీగల కృష్ణారెడ్డి, కార్యదర్శి తీగల హరినాథ్‌రెడ్డి, కోశాధికారి తీగల అమర్‌నాథ్‌రెడ్డి, రంగారెడ్డి జడ్పీ చైర్మన్ అనితాహరినాథ్‌రెడ్డి, తులసీ అమర్‌నాథ్‌రెడ్డి, హరితారెడ్డి, ప్రిన్సిపాళ్లు పాల్గొన్నారు.

సరూర్‌నగర్ స్టేడియంలో ఈవీఎంల కమిషనింగ్

- కమిషనింగ్, స్ట్రాంగ్ రూంలను పరిశీలించిన అధికారులు

ఎల్బీనగర్ : లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో మల్కాజిగిరి నియోజకవర్గానికి సంబంధించి ఈవీఎంల కమిషనింగ్ సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో నిర్వహిస్తున్నారు. ఈవీఎంల కమిషనింగ్‌ను ఆదివారం మేడ్చెల్-మల్కాజిగిరి అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి పరిశీలించారు. స్ట్రాంగ్ రూంను పరిశీలించారు. డీఆర్‌సీ కేంద్రమైన ఇండోర్‌స్టేడియంలో ఎల్బీనగర్ అసెంబ్లీ సెగ్మెంట్‌కు సంబంధించిన స్ట్రాంగ్ రూంను పోలీస్ అబ్జర్వర్ డాక్టర్ రామేశ్వర్‌సింగ్ పరిశీలించారు. వారి వెంట అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి పంకజ, నోడల్ అధికారులు, అధికారులు పాల్గొన్నారు.



ఈవీఎంల కమిషనింగ్‌ను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి

ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్ ఏర్పాటు

ఎన్నికల విధులలో పాల్గొంటున్న ఉద్యోగులకు, పోలీసు సిబ్బంది తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్ ఏర్పాటు చేశారు. ఈనెల 8వరకు ఈ సెంటర్‌లో ఎన్నికల్లో పాల్గొనే ఎల్బీనగర్ సెగ్మెంట్ పరిధిలోని ఉద్యోగులు, పోలీసు సిబ్బంది తమ ఓటు హక్కును వినియోగించుకోవచ్చని మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి పంకజ తెలిపారు.